క్లుప్తంగా

డిసెంబర్ 14 నుంచి కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు

సూర్యాపేటటౌన్: సూర్యాపేట జిల్లాలోని మండలాల నూతన కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు డిసెంబర్ 14 నుంచి 18వ తేదీవరకు నిర్వహించనున్నట్టు అడహక్ కమిటీ చైర్మన్ ఆర్.భూలోకరావు, నాయకుడు జి.కర్తయ్య గురువారం ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 14న తుంగతుర్తి నియోజకవర్గంలోని మండలాల్లో, 15న సూర్యాపేట నియోజకవర్గంలోని మండలాలు, 17న కోదాడ నియోజకవర్గంలోని మండలాలు, 18న హుజుర్‌నగర్ నియోజకవర్గంలోని మండలాల్లో ఈ ఎన్నికలు నిర్వహించనున్నట్టు వివరించారు.

బయటి వ్యక్తులు సమావేశాలు జరిపితే చర్యలు

సూర్యాపేటటౌన్ : తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీయూటీఎఫ్) పేరును ఉపయోగించుకొని సంఘానికి సంబంధం లేని వ్యక్తులు సమావేశాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లచ్చిరాం, పి.రఘునందన్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు మురళీమనోహర్‌రెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. టీయూటీఎఫ్ సంఘ నిబంధనావళి ప్రకారం కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించే బాధ్యత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు మాత్రమే ఉంటుందన్నారు. సంఘానికి సంబంధం లేకుండా రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఉప్పల్ డిపో సమీపంలోని విజయరత్న స్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు.

కంటి వైద్యశిబిరం

ఆత్మకూర్(ఎస్) : ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పూర్వ విద్యార్థుల సేవా సమితి ట్రస్ట్ గౌరవాధ్యక్షుడు డాక్టర్ కొప్పుల రంగారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో శంకర కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఎస్‌కే సైదులు, బత్తుల దామోదర్ రెడ్డి, పుప్పాల మల్లయ్య, బోళ్ల సోమి రెడ్డి, మహంకాళి కృష్ణమూర్తి, ఎస్‌కే సుభాన్, జ్యోతుల శ్రీనివాస్, గొట్టిముక్కల గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘం సమావేశం



మాట్లాడుతున్న డీఆర్‌డీఓ అప్పారావు

తుంగతుర్తి : రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని బలోపేతం చేయాలని డీఆర్‌డీఓ అప్పారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని డీఆర్‌డీఓ మండలి సమాఖ్య అభివృద్ధి సంక్షేమ శాఖ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రైతుల తరఫున మార్కెటింగ్ చేసి కమీషన్లు సాధించాలన్నారు. రైతులకు కావలసిన ఎరువులు, విత్తనాలను, పిచికారీ మందులను అందుబాటులో ఉంచాలని సూచించారు. వ్యాపారాన్ని పెంచి దాని ద్వారా లాభాలు గడించాలని సూచించారు. మెంబర్ షిప్‌ను పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శేషుకుమార్, ఏపీఎం రాంబాబు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ మెంబర్లు, సీఈఓ, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

కార్తీకమాస పూజలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

అర్వపల్లి : కార్తీకమాస వేడుకలలో భాగంగా అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం ఎదుట ధ్వజస్తంభం వద్ద ఆకాశదీపం వెలిగించారు. అలాగే నక్షత్రహారతి కార్యక్రమం జరిపారు. ఆలయంలో దీపాలు వెలిగించారు. స్వామివారికి అభిషేకం జరిపారు. తులసిదళాలతో విశేషార్చన చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు అర్వపల్లి రాంబాబుఅయ్యంగార్, రామకృష్ణచక్రవర్తి, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

శివలింగాకారంలో దీపాలు

సూర్యాపేటటౌన్ : కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జయ పాఠశాలలో గురువారం సాయంత్రం ఉపాధ్యాయునిలు, విద్యార్థినులు శివలింగాకారంలో కార్తీక దీపాలు వెలిగించారు. ఈ దీపాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.



శివలింగాకారంలో వెలిగించిన దీపాలు

ఘనంగా బాలల దినోత్సవం



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో వివిధ వేషధారణల్లో విద్యార్థులు

జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల పరిధిలోని ఆయా గ్రామాల పాఠశాలల్లో గురువారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు వివిధ వేషధారణల్లో అలరించారు. పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. – సాక్షి నెట్‌వర్క్



సూర్యాపేట టౌన్ : వివిధ వేషధారణల్లో జీఆర్ వివేకావాణి స్కూల్ విద్యార్థులు



తుంగతుర్తి : వెంపటి ప్రాథమిక పాఠశాలలో..



నూతనకల్: చిల్పకుంట్ల అంగన్‌వాడీ కేంద్రంలో..



తిరుమలగిరి జెడ్పీహెచ్‌ఎస్‌లో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



ఆత్మకూర్ (ఎస్) : మోడల్ స్కూల్‌లో..



అర్వపల్లి : తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో..



నాగారం : ఫణిగిరి జెడ్పీహెచ్‌ఎస్‌లో..



తిరుమలగిరి : బీసీ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో బహుమతుల ప్రదానం..

సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి



పెన్‌పహాడ్‌లో సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీఓ

పెన్‌పహాడ్ : సమగ్ర కుటుంబ సర్వేను ఎన్యుమరేటర్లు పకడ్బందీగా నిర్వహించాలని ఆర్డీఓ వేణుమాధవ్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన నియమావళి ప్రకారం ప్రజల నుంచి వివరాలను పొందుపర్చాలని ఆయన సూచించారు. అనంతరం మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోళ్లు జరపాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాలు, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఐకేపీ నిర్వాహకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో పూర్తి వివరాలను నమోదు చేయాలని మండల ప్రత్యేక అధికారి బాలు అన్నారు. గురువారం ఎర్రపహాడ్ గ్రామంలో సర్వే నమోదు ప్రక్రియను పరిశీలించారు. తప్పులు లేకుండా వివరాలను నమోదు చేయాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సునీత, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : ఇంటింటి సర్వేలో భాగంగా ఇంటివద్దకు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు పూర్తి సమాచారం అందించాలని ఎంపీడీఓ ఎం.సత్యనారాయణరెడ్డి కోరారు. మండల పరిధిలోని బొల్లంపల్లిలో గురువారం ఇంటింటి సర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఎన్యుమరేటర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



తిరుమలగిరి : తాటిపాములలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ హరిప్రసాద్

తిరుమలగిరి : రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని తిరుమలగిరి తహసీల్దార్ హరిప్రసాద్ కోరారు. గురువారం తాటిపాములలో ఐకేపీ ఆధ్వర్యంలో నడుస్తున్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు 17 శాతం లోపు తేమ ఉండే విధంగా ధాన్యాన్ని ఆరబెట్టుకొని తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మధుసూదన్, సీసీ ఇద్దయ్య, వీఓఏ మల్లేష్ పాల్గొన్నారు.

అర్వపల్లి : ధాన్యం కొనుగోళ్లను నిర్వాహకులు వేగవంతం చేయాలని ఎంపీడీఓ ఎం.సత్యనారాయణ రెడ్డి కోరారు. బొల్లంపల్లిలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో నిర్వాహకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చివ్వెంల : రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని శ్రీసంత్ సేవాలాల్ మహరాజ్ కో ఆపరేటివ్ సొసైటీ కేంద్ర ఇన్‌చార్జ్ సైదా నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకట్ రెడ్డి, సొసైటీ సభ్యులు చాంప్లా నాయక్, లింగా నాయక్, వెంకన్న నాయక్, లాలు నాయక్, సురేష్ నాయక్, క్రిష్ణ నాయక్, బాలాజీ, నాగు, శ్రీను, హుస్సేన్, కసనా, హతిరాం, చంద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు

నూతనకల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలిగించొద్దని తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు అన్నారు. గురువారం సోమ్లాతండా, టీక్యాతండా, యడవెల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మురళీబాబు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయ ఉద్యోగుల నిరసన



చివ్వెంల : నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఎంపీడీఓ కార్యాలయ ఉద్యోగులు



ఆత్మకూరులో..

చివ్వెంల : వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అధికారులపై జరిగిన దాడిని నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉద్యోగులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సంతోష్ కుమార్, సూపరింటెండెంట్ విజయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్ నాయుడు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : వికారాబాద్ జిల్లా కలెక్టర్, ప్రభుత్వ ఉద్యోగులపై దాడిని ఖండిస్తూ తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు గురువారం ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, పంచాయతీరాజ్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ హసీం, ఎంపీఓ బీసు రాజేష్, ఏపీఓ ఈశ్వర్, కార్యాలయం సూపరింటెండెంట్ వెంకటాచారి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీఎమ్మార్పీఎస్ సభ కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆత్మకూర్(ఎస్) : ఈ నెల 26వ తేదీన సూర్యాపేట పట్టణంలోని జమ్మిగడ్డ సుమంగళి ఫంక్షన్ హాల్‌లో జరిగే టీఎమ్మార్పీఎస్ విజయోత్సవ సభను విజయవంతం చేయాలని టీఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొండా రవి మాదిగ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో విజయోత్సవసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు జానయ్య మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాష్పంగు సత్యం మాదిగ, కత్తి ఉపేందర్ మాదిగ, పిడమర్తి కమల్ మాదిగ, పాత కోట్ల రమేష్ మాదిగ, ములకలపల్లి కాటయ్య మాదిగ, పడిదల చిరంజీవి మాదిగ పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

భానుపురి : సూర్యాపేట ఆర్టీసీ డిపో పరిధిలో ప్రయాణికుల సమస్యలు, సలహాలను స్వీకరించేందుకు శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట డిపో మేనేజర్ సురేందర్ గురువారం ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3:00 నుంచి 4:00 వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రయాణికులు డిపో, ఆర్టీసీ బస్సులకు సంబంధించి సూచనలు, సలహాలను 99592 26306 నంబర్‌కు కాల్ చేసి చెప్పగలరని కోరారు.

నేడు అర్వపల్లికి జగదీష్‌రెడ్డి రాక

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి శుక్రవారం మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే కిషోర్‌లు కుటుంబ సభ్యులతో హాజరై ప్రత్యేక పూజలు చేయనున్నారని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్ గురువారం ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని బీఆర్‌ఎస్ శ్రేణులు హాజరుకావాలని కోరారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

నాగారం : సీఎం సహాయనిధిని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య యాదవ్ అన్నారు. గురువారం పసునూర్‌లో గ్రామానికి చెందిన చిత్తలూరి సాయిలు ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో ఆయనకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.33,000 సీఎంఆర్‌ఎఫ్ చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిత్తలూరి వెంకటయ్య, కమటం శ్రీను, సంకటి వెంకన్న, పాదిల సోమనర్సయ్య, ఉప్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పల్లె పల్లెకూ పక్కారోడ్డు సౌకర్యం కల్పిస్తా

- ఎమ్మెల్యే మందుల సామేల్



తిమ్మాపురం-సంగెం రహదారి విస్తరణ పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సామేల్

అర్వపల్లి : తుంగతుర్తి నియోజకవర్గంలోని ప్రతి పల్లెకు పక్కా రోడ్డు సౌకర్యం కల్పించనున్నట్లు ఎమ్మెల్యే మందుల సామేల్ వెల్లడించారు. జాజిరెడ్డిగూడెం మండలంలోని తిమ్మాపురం నుంచి సంగెం మీదుగా నూతనకల్ వరకు రూ.32 కోట్లతో చేపట్టనున్న రోడ్డు విస్తరణపనులను గురువారం తిమ్మాపురం వద్ద ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు బీటీ రోడ్లు నిర్మించనున్నట్లు చెప్పారు. ముఖ్యంగా విద్య, వైద్యం, రోడ్లు, సాగునీరు, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. 11 నెలల పాలనలో నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. తిమ్మాపురం స్టేజీ నుంచి గ్రామం వరకు సెంట్రల్ లైట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వచ్చే యాసంగి సీజన్‌కు గాను గోదావరి జలాలను విడుదల చేయాలని సభ నుంచి నీటి పారుదల శాఖ అధికారులకు ఫోన్ చేసి కోరారు. ఈ సభలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సామ అభిషేక్‌రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ బీరవోలు సోమిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపల్లి మధుకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, మాజీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అవిలయ్య, మాజీ సర్పంచ్‌లు పాలెల్లి సురేష్, జీడి వీరస్వామి, రత్నం లక్ష్మాజి, వేములకొండ ఉప్పలయ్య, నిద్ర సంపత్, దాసరి సోమయ్య, బైరబోయిన మహరాజు, నర్సింగ వెంకటేశ్వర్లుగౌడ్, బద్దం యాదగిరి, రత్నం మల్లేషం, రవీందర్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఓర్వలేకనే విమర్శలు

సూర్యాపేట : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే బీఆర్‌ఎస్ నాయకులు ప్రజలను రెచ్చగొట్టే ధోరణికి పాల్పడుతున్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్ అన్నారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లగచర్ల ఘటనలో అమాయక రైతులను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకునేలా బీఆర్‌ఎస్ నాయకులు వ్యవహరించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజద్ అలీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం బిల్లులు పెంచాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

సూర్యాపేటటౌన్ : నిత్యావసర ధరలకు అనుగుణంగా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం బిల్లులను పెంచాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధని యాకుల శ్రీకాంత్‌వర్మ కోరారు. ఎస్‌ఎఫ్‌ఐ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం పలు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, ఎంఈఓలకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్కినపల్లి వినయ్, తరుణ్, గోపి, సంతోష్, సందీప్, రహీం, కళ్యాణ్, గౌతమ్, సౌజన్య, ధరణి, దామిని, పావని, గౌతమి, తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న మేకల శ్రీనివాస్

తుంగతుర్తి : హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన ఏఐటీయూసీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కొత్త చట్టాలను రూపొందించి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బొంకూరి శ్యాంసుందర్, ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారామ్, కోట రామస్వామి, సర్గం హుస్సేన్, బొంకూరి ఎల్లయ్య, లక్ష్మయ్య, వెంకన్న, మల్లయ్య, అవిలయ్య, శ్రీను, రామచంద్రు, వీరయ్య పాల్గొన్నారు.

• విద్యార్థులే ఉపాధ్యాయులుగా..



అర్వపల్లిలోని కేజీబీవీలో స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయుల వేషధారణలో విద్యార్థులు



నాగారం: డి.కొత్తపల్లిలో స్వపరిపాలన వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు



తిరుమలగిరి : అనంతారం మోడల్ స్కూల్‌లో..

సహకార సంఘం బలోపేతానికి కృషి చేస్తాం



తుంగతుర్తిలో జెండా ఆవిష్కరిస్తున్న సైదులు



తిరుమలగిరి: జెండా ఆవిష్కరిస్తున్న చంద్రశేఖర్



ఆత్మకూరులో జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్

తుంగతుర్తి : సహకార సంఘం బలోపేతానికి కృషి చేస్తామని డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. సహకార సంఘం వారోత్సవాల సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కోఆపరేటివ్ సీనియర్ ఇన్‌స్పెక్టర్ షేక్.బడేసాబ్, సొసైటీ సీఈఓ వందనపు వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

తిరుమలగిరి : 71వ అఖిల భారత సహకార వారోత్సవాలను గురువారం తిరుమలగిరిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సంఘం జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు బానోతు కిష్టునాయక్, అవిలయ్య, డీఈఓ విజయ్‌కృష్ణారెడ్డి, సిబ్బంది సర్వన్, మల్లేష్, వెంకటయ్య, ఉపేంద్ర, యాకస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఏపూరు ఆధ్వర్యంలో గురువారం సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. నెమ్మికల్‌లోని సహకార కార్యాలయంలో సంఘం జెండాను పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్లు మిర్యాల వనజ, అద్దంకి జానమ్మ, బొక్క గంగారెడ్డి, జాటోత్ దావు, సీఈఓ పట్నం లక్ష్మారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : వ్యవసాయ సహకార పరపతి సంఘం అభివృద్ధి కోసం రైతులు, వినియోగదారులు కృషి చేయాలని సీఈఓ వెంకటేశ్వర్లు అన్నారు. సహకార సంఘం వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని చీదెళ్ల పరపతి సంఘం కార్యాలయంలో సంఘం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిబ్బంది సైదులు, వెంకన్న పాల్గొన్నారు.

నూతనకల్ : వ్యవసాయ సహకార పరపతి సంఘం అభివృద్ధికి రైతులు, అధికారులు పాటుపడాలని పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి అన్నారు. సహకార వారోత్సవాల్లో భాగంగా గురువారం నూతనకల్ మండల కేంద్రంలోని సహకార సంఘంలో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ సమ్మెట వెంకన్న, డైరెక్టర్లు ఏలేటి నారాయణరెడ్డి, పసుల వెంకన్న, బద్దం సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'బిగ్‌హెల్ప్' ఆధ్వర్యంలో పాఠశాలల అభివృద్ధి



అర్వపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో గ్రీన్‌డే సందర్భంగా సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్న చాంద్‌పాష, తదితరులు

అర్వపల్లి : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల్లో బిగ్‌హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో 50 ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు బిగ్‌హెల్ప్ సంస్థ చైర్మన్, ఎన్నారై షేక్ చాంద్‌పాష వెల్లడించారు. గురువారం అర్వపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌ను దత్తత తీసుకున్న సందర్భంగా బిగ్‌హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో గ్రీన్‌డే, పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. పాఠశాల ఆవరణలో 200 మొక్కలను నాటారు. అలాగే 10 మంది పేద పిల్లలను చదివించడానికి దత్తత తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. అర్వపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో ఆడిటోరియం, డయాస్‌లను నిర్మించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిగ్‌హెల్ప్ సంస్థ ప్రతినిధి మాధవి, హెచ్‌ఎం విజయలక్ష్మి, సంస్థ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు పి.మల్లేష్, చైర్మన్ మేకల సునీత, అర్వపల్లి, నామవరం ప్రాజెక్టుల పీడీలు కోటమర్తి వీరన్న, సుధీర్, ఉపాధ్యాయులు శ్రీదేవి, విమల, ప్రసన్న, రమేష్ పాల్గొన్నారు.

మధుమేహం, క్షయ పరీక్షలు

నాగారం : క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మధుమేహం, క్షయ నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్త పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ మాలోతు బిచ్చునాయక్, సూపర్‌వైజర్ వినోద, యాదగిరి పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగుల పంపిణీ

నాగారం : ఈటూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో ఆర్కే యువ భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ కన్నెబోయిన గీత రాము యాదవ్, ఎంఈఓ వాసం ప్రభాకర్, ఎంపీఎస్‌ఓ చింతమల్ల రమేష్, చైల్డ్ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ అధికారి ఉప్పలయ్య, సోమన్న పాల్గొన్నారు.